# మీలో మొలిచిన చేదైన వేరు లేవో చూచుకొండి!

14అందరితో సమాధానమును **పరిశుద్ధతయు** కలిగి యుండుటకు ప్రయత్నించుడి.
**పరిశుద్ధతలేకుండ** ఎవడును ప్రభువును చూడడు.
15మీలో ఎవడైనను దేవుని కృపను పొందకుండ తప్పిపోవునేమో అనియు, **చేదైన వేరు ఏదైనను**
మొలిచి కలవరపరచుటవలన అనేకులు **అపవిత్రులై పోవుదురేమో** అనియు,
16ఒక పూట కూటి కొరకు తన జ్యేష్ఠత్వపు హక్కును అమ్మివేసిన **ఏశావువంటి భ్రష్టుడైనను**
వ్యభిచారియైనను ఉండునేమో అనియు, జాగ్రత్తగా చూచుకొనుడి. 17ఏశావు ఆ తరువాత
ఆశీర్వాదము పొందగోరి కన్నీళ్లు విడుచుచు దానికోసరము శ్రద్ధతో వెదకినను, మారుమనస్సు
పొంద నవకాశము దొరకక విసర్జింపబడెనని మీరెరుగుదురు. హెబ్రీయులకు 12:14-17.

### ( A ). పరిశుద్ధతలేకుండ ఎవడును ప్రభువును చూడడు (హెబ్రీ. 12:14):

అన్యుల ఆచారాలు పాటించేవారంతా పరిశుద్ధత లేనివారే (లేవీయకాండము 18:1-5 = కొలొస్స. 2:8; 20-22; గలతీ. 4:8-11; 1 పేతురు 4:1-5; ఎఫెసీ. 4:17-24), విగ్రహాల పేర్లు మార్చుకొనని వారంతా (ని.కా. 23:13; అపో.కా. 15:20; 1 కొరింథీ. 10:14-22) పరిశుద్ధత లేనివారే. మార్కు 7:1-23; గలతీ. 5:19-21లోని వారంతా పరిశుద్ధత లేనివారే. చదవండి ఎఫెసీ. 4:17-24; 5:1-14; 2 రాజులు 17:1-23; యెషయా 2:6; యెహేజ్కేలు 23:1-49 మొ.వి. మలము తినే నాటు కోళ్లను, మలము తినే ఫారం కోళ్లను, వాటి గ్రుడ్లను తినే వారు, హేయమైన రొయ్యలను, పీతలను, సొరలను, తినే వారు (అపో.కా. 26:23; 17:10-12; మత్తయి 5:17-20; యోహాను 4:20-24; 2 పేతురు 3:15-17; గలతీ. 2:14; రోమా 3:31; 2:26-29; 14:14; ప్రకటన 21:8, 27; లే.కా. 11:1-47; యెషయా 66:17) పరిశుద్ధులైట్లగుతారు? చదవండి అపొ. కా. 11:14; న్యా.ప. 13:4; యెషయా 66:17 = హొూషేయ 9:3 = ద్వి.కా. 14:1-21; 2 కొరింథీ. 6:114-18; గలతీ. 5:19; ఎఫెసీ. 4:19; రోమా 14:14. "ఆయా కుల, మత క్రైస్తవులకు - వారి సొంత ధర్మశాస్త్రం" ఉంది (రోమా 10:1-3), అందుకే కుల, మత ఆచారాలను అనగా బర్త్ డే, మ్యారేజ్ డే, సంవత్సరికం, సమర్తి - విందులు, పెళ్లి కూతురు సరదాలు, పెళ్లి కొడుకు సరదాలు, శంకుస్థాపన తంతు, స్త్రీమంతం - సరదాలు, తాళి, చుట్లు, బొట్లు, టాటూ = పచ్చబొట్లు (లే.కా. 19:28), తల చుట్టూ గీచుడు (యిర్మియా 50:38 = లే.కా. 19:27), గెడ్డం గీకుడు (లే.కా. 19:27 = 1 కొరింథీ. 6:9-11), బొందులు, దిష్టి బొట్టు, అన్న ప్రాసన, సిగ్గుబిళ్ళ, పుట్టువెంట్రుకలు తీయుట, **మొదలగు ఎన్నో కుల, మత ఆచారాలు పాటించేవారు - పరిశుద్ధత గలవారెట్లగుతారు** (హెబ్రీ. 12:14 = ద్వితీ. కాండము 29:16-29; లూకా 19:27)?

**( B ). చేదైన వేరు ఏదైనను మొలిచితే అపవిత్రులగుతారు (హెబ్రీ. 12:15):**

**చేదైన వేరు** అనినా అనుకూలమైన బోధ అనినా (2 తిమోతి 4:1-4), భిన్నమైన బోధ అనినా (గలతీ. 1:3-10), కలిపి చెరిపిన బోధ అనినా (2 కొరింథీ. 2:11,17), నానా విధములైన అన్య బోధలు అనినా (హెబ్రీ. 13:9), దయ్యాల బోధ అనినా (1 తిమోతి 4:1-2) ఒక్కటే అర్ధము. ఇవి గాక శాస్త్రుల, పరిసయ్యుల, సద్దూకయుల పులిసిన బోధలు (మత్తయి 16:5-12; 22;23; 1 కొరింథీ. 15:12-19), బిలాము బోధలు (ప్రకటన 2:14), నీకొలాయితుల బోధలు (ప్రకటన 2:6, 15), యెజెబెలు బోధలు అనగా నేటి అనుకూలమైన ఆయా సాతాను సంఘాల బోధలు (ప్రకటన 2:9, 20-24; 3:9), అంతేకాదు ఇప్పుడున్న 5వ సంఘ కాలములోని (సు. 1965-2088) దమ్మున్న దుమ్మున్న కిక్కిచ్చే కమ్మని బిర్యాని లాంటి బోధలు మొదలగునవన్నీ చేదైన వేరులే అవి టూకిగా ఏవనగా
**(1).** మీలో మొలిచిన మొక్క **సాతాను విత్తనమైనందున** (మత్తయి 13:24-25; 2 తిమోతి 4:1-4) పరిశుద్ధాత్మ ద్వారా పొందిన మారుమనస్సు లేదు (తీతు 3:1-5; అపో.కా. 11:18) కనుక సంఘము ప్రకారం, కులం ప్రకారం పొందిన మారుమనస్సు పొందారు - ఇది చేదైన వేరు కాదా?

**(2).** "**యాషువ మెస్సియా**" నామములో ముంచుడు బాప్తిస్మము పొందక తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి చిలకరింపు బాప్తిష్మము, ముంచుడు బాప్తిష్మము పొందారు, పొందుచున్నారు - ఇది చేదైన వేరు కాదా? (అపో.కా. 2:38).
**(3).** ఆదివారంనాడు పునరుద్ధానుడైన యేసు వారి ఆత్మను పొందినందున (2 కొరింథీ. 11:4, 13-15 = 1 యోహాను 4:6) సత్యమును, సర్వ సత్యమును నమ్ముటలేదు, భ్రమపరచు ఆత్మను పొందారు (యోహాను 5:34-36 X యోహాను 16:13; 4:35-38; 1 యోహాను 4:1-6) - ఇది చేదైన వేరు
**(4). అన్యులు సున్నతి పొందాలను బోధ** - చేదైన వేరు కాదా? ఔనా కాదా? (అపో.కా. 15:1-24).
**(5).** పురుషుల తల మీద కిప్ప ధరించుట - చేదైన వేరు కాదా?? (1 కొరింథీ. 11:1-16; 14:26-40).
**(6).** దేవుడు అనరాదు, ప్రభువు అనరాదు, ఆమేన్ అనరాదు అను బోధ - అమాయకుల బోధ కాదా? పశుప్రాయుల బోధకాదా? (యూదా 10 -19; 2 పేతురు 2:12-19; 3:15-17) ఇది చేదైన వేరు కాదా?
**(7).** పండుగలను (1 కొరింథీ. 5:6-8) 49 - ఇయర్ లూనీ సోలార్ సైకిల్ (49 సంవత్సరముల) ప్రకారం (లేవీయకాండము 25:8-9) లెక్కించకుండా గ్రీకుల 19 సంవత్సరముల ప్రకారం లెక్కించుట, తప్పుడు తారీఖులందు పండుగలను చేయుట (సం.కా. 9:13; ని.కా. 13:1-10) - చేదైన వేరు కాదా? (1 కొరింథీ. 11:19-34; (మత్తయి 15:13-14 = యెషయా 42:18-19; 9:15-16).).
**(8).** క్రిస్టియన్ సర్టిఫికెట్ MRO నుండి తీసుకొనుట కష్టం చర్చి నుండి తీసుకొంటే చాలు - ఇది చేదైన వేరు కాదా? (మత్తయి 10:32-33). సర్టిఫికెట్ తీసుకొనాలని ఎక్కడ వ్రాయబడినది???????

**(9).** ఆయా కుల, మత, దేవుళ్ళ, దేవతల పేర్లను గెజెట్ లో మార్చుకొనుట ఎంతో కష్టం చర్చిలో మార్చుకొంటా - ఇది చేద్రైన వేరు (2 తిమోతి 4:1-4; ద్వితీయోపదేశకాండము 7:24-26; 12:1-5).

**(10).** కులాల ప్రకారం పెళ్లి తప్పేమిటి? ఆభరణాలు ధరిస్తే తప్పేమిటి? తాళి ధరిస్తే తప్పేమిటి? బొట్టు ధరిస్తే తప్పేమిటి? టర్బాన్ ధరిస్తే తప్పేమిటి? - ఇవి చేద్రైన వేరులే (2 కొరింథీ. 2:11-17).

**(11).** దేవుని గ్రంథము నకు కలిపిన జనవరి -1, లెంట్, గుడ్ ఫ్రైడే, ఈస్టర్, క్రిస్మస్ మొదలగు బోధలు (ద్వి.కా. 4:1-2; 12:32; ప్రకటన 22:18-19) - చేద్రైన వేరులు కాదా????? (2 కొరింథీ. 2:17).

**(12).** విశ్రాంతిదినమును (మత్తయి 5:17-18; 19:16-22; రోమా 3:31; 2:26-29; అపో.కా. 26:23), నెలప్రారంభదినమును (1 తిమోతి 1:3-11; గలతీ. 3:14; జెకర్యా 8:23), పండుగలను (1 కొరింథీ. 5:6-8) తీసివేసారు - ఇవి చేద్రైన వేరులు కాదా? (హెబ్రీ. 12:14-17).

### ( C ) మీరు ఏశావువంటి భ్రష్టులు కారా (హెబ్రీ. 12:16)?

మీరు భ్రష్టులైతే, గురుగులైతే, జగత్తు పునాదికి ముందు శపించబడినట్లైతే మీకు నచ్చిన అనుకూలమైన బోధలోనే ఉండండి (2 తిమోతి 4:1-4; ప్రకటన 3:14-15; 2 పేతురు 2:21; రోమా 12:11). మీకు ఆత్మ లేకుంటే, మీ ఆత్మ ఆరిపోతే కృప దొరకదు (ఎఫెసీ. 4:30; 1 కొరింథీ. 14:30; రోమా 12:11; 1 థెస్సలో. 5:19). భ్రష్టులో కాదో నేద్రైనా చెక్ చేయండి (మత్తయి 23:33-36).

(1). సత్య వర్తనులైతే - వాక్యము యొద్దకు వస్తారు – (యోహాను 3:21; అపో.కా. 18:24-28).

(2). ఆత్మ మూలముగా జన్మిస్తారు అనగా నూతన స్వభావము మీకుంటుంది – (2 కొరింథీ. 5:17).

(3). సత్యంలో ఉంటూ లేఖనాలను పరిశీలిస్తారు - (యోహాను 5:34-36; అపో.కా. 17:10-12).

(4). సర్వ సత్యం వచ్చాక - ఆత్మ వలన దానిలోకి వస్తారు - (యోహాను 16:13; 1 థెస్సలో. 5:21).

(5). పరిశుద్ధులతో సంపూర్ణులగుటకు ముందుకు సాగిపోతారు - (మత్తయి 6:31-33; హెబ్రీ. 6:1-3).

కనీసము పైనున్న 5 గుణాలు మీకు లేకుంటే మీలోనున్న ఆత్మను దుఃఖపరచినట్లే (ఎఫెసీ. 4:30), ఆత్మ ఆరిపోయినట్లే (1 థెస్సలో. 5:19), ఆత్మ వెళ్లి పోయినట్లే (1 సమూయేలు 16:14). మీరు భ్రష్టులు కాకుంటే సాతాను సంఘాలను వదలి (రోమా 16:17; ప్రకటన 18:4) అపొస్తలుల బోధలోకి రండి (లూకా 19:11-27; 11:48-52; 1 కొరింథీ. 5:6-8; గలతీ. 5:4-9; మత్తయి 13: 39! చేద్రైన వేరులు ఉన్నాయని ఇశ్రాయేలీయులను తరిమి చంపిన రోషము గల "యావె" వారు మీకు వినాయింపు ఇస్తారని మోసగించుకోవద్దు (రోమా 2:1-29). నేడే చేద్రైన వేరులను తీసివేయండి (గలతీ. 2:14 = యిర్మీయా 31:31-33; జెకర్యా 8:23; రోమా 11:13-23; 2:26-29; యోహాను 4:22)? లేకుంటే శ్రమ!